మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 30 మార్చి 2025 పేజీలు 8

## 2025 యాసంగి సీజన్‌లో
# ధాన్యం సేకరణకు సన్నద్ధం కావాలి

**- ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది పని చేయాలి - జిల్లా కలెక్టర్ విజయేందీర బోయి**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** 2024 –25 యాసంగి (రబీ) ధాన్యం మార్కెట్ కు రానున్న నేపథ్యంలో ధాన్యం సేకరణకు పౌరసరఫరాలు, వ్యవసాయ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సహకార అనుబంధ శాహాలు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (%×ఙూజ%) లో ఐ.కె.పి ఎ.పి.ఎం.లు,పి. ఏ.సి.ఎస్ కార్యదర్శులులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు లు, మండల వ్యవసాయ అధికారులు,రైస్ మిల్లర్లతో యాసంగి వరి ధాన్యం కొనుగోలు 2024–25 సన్నాహక, అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఈ యాసంగిలో వరి పంటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి 2320/- రూపాయలు, సాధారణ రకానికి 2,300/- రూపాయల మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు 500 /-రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీలో జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 25 వేల ఎకరాల్లో సాగయ్యిందని, 3 లక్షల ఒక వేయి 748 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. మార్కెట్ కు 2 లక్షల 86 వేల 660 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందని,

మిగతా 2లో

# ఘనంగా ఎద్దుల బండి బిర్రు లాగుడు పోటీలు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామర్ గిద్ద మండల పరిధిలోని ఎల్సాన్ పల్లి గ్రామం లో ఉగాది పండుగ సందర్బంగా ఎద్దులబండి బిర్రు లాగుడు పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి హాజరై పోటీలను తిలకించడం జరిగింది.పోటీలు నిర్వహించిన గ్రామ ప్రజలను అభినందించారు. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి నారాయణపేటకు చెందిన మల్లేష్ కు 5తులాల వెండి, రెండవ బహుమతి లోక పల్లి కి చెందిన జుర్రు రవిశేఖర్ కు రెండున్నర తులాల వెండి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కె బాల్ రెడ్డి,



మిగతా 2లో




## ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి
# చౌకధరదుకాణాల్లో సన్నబియ్యం

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లాలో ఏప్రిల్? ఒకటో తేదీ నుంచి రేషన్? దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్? ఒకటో తేదీ నుంచి రేషన్? దుకాణాల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఒకటో తేదీ నుంచి జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాల్లో అర్హులైన లబ్ధిదారులందరికీ సన్నబియ్యం సరఫరా చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు... అందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్? పేర్కొన్నారు. దీంతో దేశంలో పేదలకు సన్న బియ్యం పంపిణి చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందని కలెక్టర్? సంతోష్? తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నాగర్? కర్నూల్? జిల్లాలోని రేషన్? దుకాణాల ద్వారా సన్న బియ్యంను అందించడం ద్వారా 2, 43,107 రేషన్ కార్డు దారులకు లబ్ధి చేకూరుతుండగా.... జిల్లా వ్యాప్తంగా 4946.455 మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ దుకాణాల ద్వారా లబ్దిదారులకు అందించనున్నట్లు కలెక్టర్? వెల్లడించారు. అలాగే ఏఎఫ్?ఎస్?సీ ద్వారా 18,845 లబ్దిదారులకు 57,651 యూనిట్లతో 659.575 మెట్రిక్? టన్నుల బియ్యం, ఎఫ్?ఎస్?సీ ద్వారా 2,24,226 లబ్ధిదారులకు 7,14,420 యూనిట్లతో 4,286.520 మెట్రిక్? టన్నుల బియ్యాన్ని, ఏఏపీ ద్వారా 36 మంది లబ్ధిదారులకు 42 యూనిట్లతో .0360 టన్నుల బియ్యం అందిస్తున్నామని.. మొత్తం కలిపి అన్ని కార్డుల ద్వారా 2,43, 107 కార్డులకు గాను 7,72,113 యూనిట్లతో మొత్తం 4946.455 మెట్రిక్? టన్నుల బియ్యాన్ని అందించడం జరుగుతుందని ఇది ఎంతో సంతోషకరమని జిల్లా కలెక్టర్? బాదావత్? సంతోష్? తెలిపారు. ప్రభుత్వం అందచేసే సన్నబియ్యాన్ని అర్హులైన రేషన్?కార్డుదారులు ఏప్రిల్? ఒకటో తేదీ నుంచి సంబంధిత రేషన్? డీలర్ల వద్ద నుంచి తీసుకోవాలని... ఇప్పటికే ఆయా రేషన్? దుకాణాల్లోకి సన్న బియ్యం పంపించే రవాణా ప్రక్రియ కూడా పూర్తయ్యిందని కలెక్టర్? బాదావత్ సంతోష్ తెలిపారు.









## ఘనంగా ఎద్దుల బండి బిర్రు లాగుడు పోటీలు

(మొదటిపేజీ తరువాయి)

పి. ఏ. సి. ఎస్. చైర్మన్ పుట్టి ఈదప్ప, మాజీ సర్పంచ్ దేవిక పరిపూర్ణం,మాజీ ఉప సర్పంచ్ సాయిరాం, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బస్వరాజు ,మాణిక్యప్ప కార్యక్రమ నిర్వాహకులు రవి,భీము,గణేష్,నర్సిములు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని పెద్ద కదుమూరు గ్రామ శివారిలో తేదీ 29/03/2025 రోజు తెల్లవారుజామున అందాజు నాలుగున్నర గంటల సమయంలో నర్వ పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు చిట్యాల గ్రామం నుంచి పెద్ద కదుమూర్ గ్రామం వైపు అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తున్న చిట్యాల గ్రామానికి చెందిన పుల్గరి మారుతి %ంా/శ% పుల్గరి మారెప్ప పై కేసు నమోదుచేసి, అట్టి ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తరలించి తదుపరి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని, అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠినంగా శిక్షలు ఉంటాయని ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేసే వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుంది అని.సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ కురుమయ్య తెలిపారు.

## హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం పలికిన జిల్లా న్యాయమూర్తులు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి శనివారం మహబూబ్ నగర్ కు విచ్చేసిన సందర్భంగా ఆర్ అండ్ బి అతిథి గృహం లో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.పాపి రెడ్డి,అదనపు జిల్లా న్యాయ మూర్తి కె కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి,స్థానిక సంస్థల అదనపు శివేంద్ర ప్రతాప్ లు పుష్ప గుచ్చం అంద చేసి స్వాగతం పలికారు. జిల్లా కోర్టు లో డిజిటలై జేషన్ ఆఫ్ రికార్డ్ సెంటర్ ను రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ప్రారంభించారు..అనంతరం న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించారు.

## ధాన్యం సేకరణకు సన్నద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇందులో మిల్లర్లు 1,38,804 మెట్రిక్ టన్నులు ,సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా 1,47,856 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో 176 కొనుగోలు కేంద్రాల ద్వారా 91885 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.సన్న ధాన్యం కు 31 కోట్ల రూ.లు బోనస్ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు వెల్లడించారు. ఈ రబీ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను ప్రభుత్వ ఆదేశాల ననుసరించి ఐ.కె.పి. ద్వారా ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం లో ధాన్యం రాక ననుసరించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆమె సూచించారు. జిల్లావ్యాప్తంగా 188 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో ఐకె.పిద్వారా 102 ,సహకార శాఖ పి.ఏ.సి.ఎస్.కేంద్రాల ద్వారా 82,డి.సి.ఎం.ఎస్. ద్వారా 4 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, మార్కెట్కు వచ్చే ధాన్యం ఆధారంగా కొనుగోలు కేంద్రాలను పెంచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రబీ ధాన్యం కొనుగోలుకు 37 లక్షల గన్ని బ్యాగులు అవసరం అవుతాయని కలెక్టర్ తెలిపారు. మిల్లర్ లు కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన ధాన్యం ను జాప్యం లేకుండా అన్ లోడింగ్ చేసుకోవాలని అన్నారు. తహశీల్దార్ లు,వ్యవసాయ అధికారులు హార్వెస్టర్ ల కదలిక లపై నియంత్రణ ఉంచాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినందుకు 3608 టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, 188 క్యాలిపర్లు,302 తూకం కొలిచే యంత్రాలు,తేమ శాతం నమోదు యంత్రాలు 216, ప్యాడి క్లీనర్ లు 195 ఉన్నాయని, జిల్లాలో 68 రైస్ మిల్లులు ఉండగా 2 లక్షల 2 వేల 750 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే సామర్థ్యం ఈ రైస్ మిల్లులకు ఉందని వెల్లడించారు. ఎస్.పి.డి జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో, అవసరమైన ఫ్లెక్సీ బ్యానర్, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రచార సామాగ్రి, హమాలి అన్నింటిని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. హార్వెస్టర్ లు 18-20 %ఞ్రీ% వేగంతో పని చేసేలా చూడాలని, ఏ గ్రామం లో ఏ పొలంలో వరి కోతలు చేయాలి వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని అన్నారు. జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రవినాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ డిసిఓ శంకరాచారి, డిఆర్డిఓ నర్సింహులు , జిల్లా మార్కెటింగ్ అధికారి బాల మణి, లీగల్ మెట్రాలజీ అధికారి రవీందర్ అధికారులు తదితరులు వారి శాఖల ద్వారా నిర్వర్తించే విధులపై వివరించారు. జిల్లారైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది హాజరయ్యారు.

## శివ చౌడేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సి పాలిటీ మహంకాళి వీధిలో వెలసిన శ్రీ శివ చౌడేశ్వరి ఆలయంలో అమా వాస్య పురస్కరించుకొని శనివారం భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, చేనేత పారిశ్రామిక వేత్త మహంకాళి శ్రీనివాసులు బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన ప్రసాదం కావిస్తున్నారు. ఆలయ పూజారి గురుస్వామి మాకం నరసింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను చేశారు. అలాగే పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలను చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ శివ చౌడేశ్వరి ఆలయ నిర్వాహకులు మహంకాళి విష్ణు, ఎల్లప్ప, సత్యనారాయణ, తిరుమల శ్రీనివాసులు, ప్రభాకర్, పాల్గొన్నారు.

## రాయచూరు నుంచి కురుమూర్తి ఆలయం వరకు పాదయాత్ర



**అమరచింత, మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా నుంచి శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం వరకు భక్తులు పాదయాత్ర తో వెళ్లి ఉగాది పండుగ పురస్కరించుకుని శనివారం అమావాస్య రోజు కురుమూర్తి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఉగాది పండుగ సందర్భంగా రాయచూరు నుంచి భక్తులు పాదయాత్ర చేసి కురుమూర్తి స్వామిని దర్శించుకుని పూజలను నిర్వహిస్తున్నామని రాయచూరు భక్తులు అమరచింతలో విలేకరులకు తెలిపారు. శ్రీ కురుమూర్తి స్వామి సన్నిధిలో మొక్కుబడిగా పాదయాత్రతో వస్తున్నామని తెలిపారు. కురుమూర్తి స్వామి తమ ఇలవేల్పుగా కొలుస్తున్నామని భక్తులు తెలిపారు. ఎండుటెండలో భక్తులు రాయచూరు నుంచి మక్తల్, నర్వ, అమరచింత, ఆత్మకూరు మీదుగా శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్నామని రాయచూరు భక్తులు తెలిపారు.

## పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న : డా "చిట్టెం పర్ణిక రెడ్డి





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎం ఎల్ ఏ డా "చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అడ్వాన్సుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ముస్లిం సోదరులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తుల గడువు పెంపు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మీడియట ఆపై చదువులు చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థులు 2024-25 విద్యా సం.గాను పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కొరకుఫ్రెష్-మరియురెన్యువల్దరఖాస్తు గడువును మే 31వ తేదివరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ సంక్షేమ అధికారి కజ్జం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైనవారు గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ తగిన చొరవ తీసుకొని అర్హత గల విద్యార్థులందరూ గడువులోపు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## నేడు సిపూర్ గ్రామంలో పోతులూరి వీర బ్రహ్మంగారి నాటక ప్రదర్శన



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూరం గ్రామంలో నేడు 30 - 03 -2025 ఆదివారం రోజు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నాటక ప్రదర్శన శ్రీశ్రీశ్రీ ఆది విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జీవిత చరిత్ర, శ్రీ ఆంజనేయ నాట్య కళామండలి శ్రీపూర్ వారిచే నాల్గవ భాగము నాటక ప్రదర్శన నిర్వహించబడును కావున మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు వచ్చి చూసి ఆనందించగలరని సిపూర్ గ్రామ ప్రజలు కోరారు. నాటక ప్రదర్శన వివరములు, గురు శిష్యుల వాదము, ఈశ్వరమ్మ సిద్దయ్యకు అభయమిచ్చుట, సోములవారు సిద్దయ్యకు చక్ చక్రములు బోధించుట, అక్కడు తన భార్య కదుపు చించుట, స్వాములవారు కక్కని భార్యని బ్రతికించుట, స్వాములవారు సిద్దయ్యను పూలకు తోలించుట, స్వాములవారు సమాధి యందు ప్రవహించుట, సిద్దయ్య సమాధి చూసి దుఃఖించుట, సోములవారు పెద్దయ్యకు కమండలం యోగ దండము బెత్తము సిక ముద్రిక ప్రసాదించుట వంటి నాటక ప్రదర్శనలు కలవు కావున ఈరోజు సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభం అవును కావున ఆసక్తి కలవారు, ఈ నాటక ప్రదర్శనకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే, మరియు వచ్చి చూసి ఆనందించగలరని సిపూర్ గ్రామ ప్రజలు కోరారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి -రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఉగాది పండుగను పురస్కరించుకుని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీ.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ లో పని చేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సాగర్ కాంప్లెక్స్ కమ్యూనిటీ హాల్ వద్ద శనివారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో, హైదరాబాద్, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లను, చీరలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేయడం అభినందనీయమని మహిళా పారిశుద్ధ్య కార్మికులు అన్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ సేవారంగంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ బి.బాలకృష్ణ, అధిక సంఖ్యలో మహిళా పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలు తీసుకోండి -సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం మహాజనసభ కార్యక్రమంలో హాజరై ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ 2025- 2026 సంవత్సరమునకు కొత్తగా దీర్ఘకాలిక రుణాలను రెండు కోట్లు క్రాప్ లోన్స్ రైతులు ఇవ్వాలని తెలిపారు. దీర్ఘకాలిక రుణాలు ఇచ్చుటకు 2025 -26 సంవత్సరమునకు అర్హత సాధించడం జరిగిందన్నారు. అలాగే 2024- 25 సంవత్సరం ఖర్చులను జమ చేయడం జరిగింది. రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని కోరారు. రైతులకు విత్తనాలు, ఎరువులు అందజేస్తామని మరి కొన్ని రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కె విష్ణు, డైరెక్టర్లు పెద్దొడ్డి రామకృష్ణ, రమేష్, శేషమ్మ, బి విష్ణు, ఏబెల్, లోక్య నాయక్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇల్లును మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించాలి

### - మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులు



**వెల్దండ. మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం మోడల్ ఇందిరమ్మ ఇల్లును. మండల పరిషత్ కార్యాలయంలో నిర్మాణం చేపట్టాలని. మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండల కేంద్రంలో అత్యంత విలువైన స్థలంలో నిర్మించాలని తలపెట్టడం అటు ప్రభుత్వానికి కానీ అధికార పార్టీ నాయకులకు కానీ మంచిది కాదని ఆయన అన్నారు. రానున్న రోజులో గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు స్థలం దొరకదని. మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్. మటన్ మార్కెట్లకు. స్థలం అందుబాటులో లేక. రోడ్ల ఇరువైపుల అమ్ముతున్నారని దానితో ప్రజల ఆరోగ్యాలను కూడా పట్టించుకోవాలని అదేవిధంగా మండల కేంద్రంలో ఉపాధి లేక యువత ఇబ్బందులు పడుతున్నారని అక్కడ షాపింగ్ కాంప్లెక్స్. కడితే గ్రామ పంచాయతీకి నిధులు సమకూరుతాయని యువతకు ఉపాధి. దొరుకుతుందని ఆయన అన్నారు. వెంటనే ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని లేని పక్షంలో. యువజన సంఘాలు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ఆయన అన్నారు

## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

### పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు



**బిజినాపల్లి మేజర్ న్యూస్ :** యువత డ్రగ్స్ కు బానిస కావద్దని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు అన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనకు సంబంధించిన గోడ పత్రికను శనివారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిస కావడం మత్తులో వారు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరు యువత తప్పుదారి పట్టడంపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా డ్రగ్స్ గురించి వాటిని వాడితే వచ్చే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవాల వాడకం నిషేధానికి కట్టుబడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కో.ఆర్డినేటర్ శివ దొడ్ల,సభ్యులు డా.నాగరాజు,డా.స్వప్న, వైస్ ప్రిన్సిపల్ డా. పద్మజ, లైబ్రేరియన్ డా. వర్కాల శ్రీనివాస్, అధ్యాపకులు డా.సుష్మ, డా.రాధా కుమారి, డా.నాగలింగం, వెంకటేష్, యాదగిరి, మనోజ్, ప్రవళిత,రమ్య, ప్రకాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్‌కు సహకరించండి : కమిషనర్ మహమ్మద్ షేక్




**కల్వకుర్తి మేజర్ న్యూస్.** సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధి కి సహకరించండని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. బకాయిలు ఉన్న ఆస్తి పన్ను చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ టైం సెటిల్మెంట్ స్కీం ద్వారా ఆస్తి పన్ను పెనాల్టీ పై 90% రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ సేవా సమితి(10-149/1/??)" సంబంధించిన ఆస్తిపన్ను 2015-16 నుండి2024-25 వరకు మొత్తం రూ. 1,77,982/- నుండి పెనాల్టీ లో 90 శాతం రాయితీ (84910) వచ్చిందన్నారు, శనివారం బకాయి రూ. 93,072/- లు చెల్లించడం జరిగిందన్నారు, మార్చి 31 లోపు ఆస్తి పన్ను చెల్లించి పెనాల్టీ పై వచ్చిన రాయితీ స్కీంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## పోలేపల్లి నరేష్ విరాళం



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** తిరుమలాపూర్ గ్రామంలో మూడు రోజులుగా నిర్వహించిన ఆది చింతల ముని రంగస్వామి వేదిక నాటక ప్రదర్శనకు,తన వంతు సహాయంగా కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు పోలేపల్లి నరేష్ 10,116 రూపాయలు నగదు అందజేశారు.

# పది' బార్ కోడింగ్ ప్రక్రియను పరిశీలించిన డీఈవో రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనంలో గోప్యత పాటించేందుకు జవాబుపత్రాలకు బార్ కోడింగ్ ప్రక్రియను శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి జవాబు పత్రాల కోడింగ్ ప్రక్రియను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇద్దరు చీఫ్ కోడింగ్ ఆఫీసర్లు, ఐదు మంది అసిస్టెంట్ కోడింగ్ ఆఫీసర్లను ఇందుకోసం నియమించారాని ఇక్కడ మూల్యాంకానికి వచ్చిన జవాబుపత్రాలు ఏ జిల్లా, ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థి అని తెలియకుండా ఉండేందుకు వాటికి పిన్ చేసిన విద్యార్థి వివరాలన్నీ ఓఎంఆర్ షీట్‌లోని పార్ట్-1ను వేరు చేసి వాటిని ట్రంకు పెట్టెల్లో పెట్టి భద్రపరిచి తాళం వేస్తారని తెలిపారు. బార్ కోడింగ్ ప్రక్రియను పూర్తి గోప్యతతో నిర్వహించాలని ఆఫీసర్లకు డిఇఓ సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, చీఫ్ కోడింగ్ అధికారులు కురుమయ్య యాదగిరి, సహాయ కోడింగ్ అధికారులు లత, నాగరాజ్, కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు శెట్టి, వెంకటయ్య, సామ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధ%శీ% పర్వతాలు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకం నిధులు ఇప్పటికీ రెండు సార్లు ఇవ్వాల్సి ఉండగా కనీసం మూడు ఎకరాల లోపు రైతులకు ఒకసారి కూడా పూర్తిగా అందలేదని ఆయన అన్నారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా వేరుశనగ పంట దెబ్బతిని రైతులు ఇబ్బందులు ఉన్నారని తెలిపారు. మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక బోర్లు అడుగంటిపోయి రైతులు అప్పుల పాలు అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణం మాఫీ నేటికీ పూర్తి కాలేదన్నారు. మహిళలకు రూ. 2500 , విద్యార్థినీలకు స్కూటీలు, వృద్ధాప్య పెన్షన్ రూ. 4000 వరకు పెంచుతామని చెప్పిన హామీ నిలబెట్టుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాసమస్యలు పరిష్కరించకుంటే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా నాయకులు పి. పరశురాములు, సి. బాల్ రెడ్డి, కల్వకుర్తి ఏరియా కమిటీ సభ్యులు కిషోర్, చెన్నయ్య, కృష్ణారెడ్డి, రాజు, శ్రీనివాసులు ,రామకృష్ణ, సురేష్, జగన్, విజయ్ తదితరులు ఉన్నారు.

# బైపాస్ రోడ్డు బాధితుల పట్ల కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

### - సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు



**చారకొండ: మేజర్ న్యూస్ :** జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారిలో భాగంగా మండల కేంద్రం నుంచి మర్రిపల్లి వరకు చేపడుతున్న బైపాస్ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన చారకొండలో మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితుల పక్షాన సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం స్పందించక పోవడంతో సీపీఐ ఆధ్వర్యం లో బైపాస్ రోడ్డు బాధితులతో కలిసి 14 రోజుల పాటు మండల కేంద్రంలో రిలే నిరహార దీక్షలు చేపట్టడం జరిగిందని అన్నారు. దీంతో అధికారులు స్పందించి బాధితులతో చర్చించి 15 రోజుల్లో ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీ ఇచ్చి నెల రోజులు గడుస్తున్న నేటికి అమలు పర్చడంలో అధికారులు పూర్తిగా విఫలవ య్యారని అన్నారు. ఇప్పటికైన అధికారులు ఇచ్చిన మాట ప్రకారం బాధితులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని ప కంలో బాధితుల తరుపున సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఏసారపు ఆశోకగౌడ్, సీపీఐ అచ్చంపేట తాలుక కార్యదర్శి గోపాల్, సీపీఐ నాయకులు మద్ది నారాయణరెడ్డి, జెల్ల బాలయ్యగౌడ్, శంకరయ్య, మొగిళ్ల శ్రీను, తిరుమలేష్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల జారీలో జాప్యం, యువ వికాస పథకం గడువు పొడిగింపు చేయాలి: సిపిఐ



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎమ్మార్వో ఆఫీసుల్లో ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం, పండగ సెలవుల కారణంగా గడువును పొడిగించాలని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ కోరారు. శనివారం సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధికి యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షనియమన్నారు. అయితే దరఖాస్తుకు చివరి గడువు ఏప్రిల్ 5వ తేదీ పెట్టారన్నారు. యువ వికాస పథకానికి దరఖాస్తు చేసే అభ్యర్థులు, రేషన్ కార్డ్ లేదా ఆదాయం సర్టిఫికెట్ జత చేయాలని ప్రభుత్వం నిబంధన పెట్టిందన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వని కారణంగా చాలామంది అభ్యర్థులకు రేషన్ కార్డులు లేవన్నారు. ఆదాయం సర్టిఫికెట్ ఎమ్మార్వో ఆఫీస్ నుంచి తీసుకోవాలని, సాంకేతిక కారణం వల్ల వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లలో ప్రభుత్వ సైట్ పనిచేయక సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వటం లేదన్నారు. వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లో గత మూడు రోజులుగా సైట్ పనిచేయక వెయ్యి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. తాసిల్దార్ ను సంప్రదిస్తే రాష్ట్రవ్యాప్తంగా సైట్ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోందన్నారు. అంతేగాక మార్చి 30న ఉగాది పండుగ, మార్చి 31న రంజాన్ పండుగ ఆఫీసులకు సెలవులు అన్నారు. ఈ కారణం వల్ల ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు గడువులోగా తీసుకునే పరిస్థితి కనిపించక నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. అందువల్ల దరఖాస్తు గడువును ఏప్రిల్ 15 వరకు పొడిగించాలన్నారు. దరఖాస్తు చేసుకునే ఆసక్తి ఉన్న అందరికీ అవకాశం కల్పించాలన్నారు. అంతేగాక యువ వికాస పథకంలో కొన్ని వ్యాపారాలను చేర్చ లేదన్నారు. గతంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసిన కొందరికి రుణాలు రాలేదన్నారు. కానీ వారి పేర్లు ఆన్లైన్లో ఉన్నాయని, దరఖాస్తు చేసుకునేందుకు వెళితే ఆన్లైన్ యాక్సెప్ట్ చేయడం లేదని, సమస్య పరిష్కరించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, పృథ్వి నాదం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశి, ప్రసాద్, సిపిఐ సీనియర్ సీనియర్ నేత చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాంప్రదాయ దినోత్సవం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ)లో శనివారం సాంప్రదాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు. రోజూ కళాశాలకు ఆధునిక దుస్తుల్లో వచ్చే విద్యార్థిని విద్యార్థులు, మహిళా అధ్యాపకులు ఈ రోజు మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తమ సంస్కృతిని చాటుకున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు, అధ్యాపకులు:విద్యార్థులు, అధ్యాపకులు చీరలు, లంగావోణీలు, ధోతీలు, పంచెలు, కుర్తా, ప్యాంట్లు వంటి సాంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ కళాశాల జీవితంలో జరుపుకునే దినోత్సవాలు ప్రతి విద్యార్థికి ఎల్లప్పుడూ చాలా ప్రత్యేకమైన జ్ఞాపకాలు అని వివరించారు.ఈ నాటి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తమ సంస్కృతి, సాంప్రదాయాల గురించి అవగాహన కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, డాక్టర్ శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, ప్రవళిత,రమ్య, యాదగిరి, మనోజ్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తోఫా పంపిణీ చేసిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** చెన్నవేల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. సేవా దృక్పథంతో పేద మైనార్టీ సోదరులకు ప్రతి ఏటా రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామానికి మైనార్టీ సోదరులతో పాటు ఈరోజు ముస్లిం సోదరులతో పాటు గ్రామంలోని ముస్లిం సోదరుల కుటుంబాలకు రంజాన్ యువసేన సభ్యుల తోఫా పంపిణీ చేయడం జరిగింది.

## ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలి

### - ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆసుపత్రిలోని డాక్టర్లు, సిబ్బంది ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్, నర్సింగ్ సిబ్బంది తో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో డాక్టర్ శివరాం మాట్లాడుతూ రోగుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, ఎలాంటి రుసుము ఆశించకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని డాక్టర్ శివరాం హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్లు యశోద, పాండురంగ, షకీల్, విజయకుమార్, ఉదయ్, నర్సింగ్ సూపరిండెంట్ శిరోమణి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ సునీత, నర్సింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొత్త అమావాస్య నాడు శనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా తిల, తైలా అభిషేక పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో ఫాల్గుణ మాసం కొత్త అమావాస్య శనివారం నాడు శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూఅమావాస్య నాడు శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించినవిశేష పలితం ఉంటున్నది అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారుభక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు. అమావాస్య శనివారం కావడం తో భక్తులు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆల్పా హారం,నీటివసతి కల్పించారు. తెలుగు సంవత్సరంలో చివరి రోజు కావడం విశేషం అని అన్నారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య,వీర శేఖర్, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు భూమి పూజ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండలంలోని సింగంపేట గ్రామానికి ఎన్ఆర్ ఈజీఎస్ నిధులనుంచి మంజూరైన సిసి రోడ్లకు శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా సిసి రోడ్ల నిర్మాణానికి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామానికి మంజూరైన సిసి రోడ్ల నిర్మాణం త్వరగా చేయాలని గుత్తేదారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింలు గౌడ్, బాలయ్య, రఫీక్, వెంకటేష్, రంగన్న, శ్యామ్ సన్, కొండన్న, భీమన్న, హరీష్ నాయక్, రాకేష్ గౌడ్ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ విశ్వావసునామసంవత్సర శుభాకాంక్షలు

### - జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** తెలుగు సంవత్సరాది ఉగాదిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి, జిల్లా ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు, ఉగాది శుభాకాంక్షలు తెలిపిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఆదివారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగను ప్రజలు ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉగాది పండగతోనే అన్ని పండగలు ప్రారంభమవుతాయని కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. తెలుగు ప్రజలకు ఉగాది పండగా ఎంతో ప్రాముఖ్యమని ఈ పండగ అంటేనే షడ్రుచుల సమ్మేళనమని... తీపి, చేదు, వగరు, పులుపు కలిపిన సమ్మేళనమే ఉగాది పచ్చడి అని దీనిలో మన జీవిత భావాలను తెలిపే అనేక అంశాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ఉగాది పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. తెలుగు ప్రజలకు కొత్త పండగ ప్రారంభం ఉగాది నుంచే ఉంటుందని... ఇదే క్రమంలో షడ్రుచుల సమ్మేళనం అంటే తీపి, చేదు, పులుపు, లాగా జీవితం ఉంటుందని వీటన్నింటినీ బాధ్యతతో తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ , ఆకాంక్షించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరికీ శుభం, మంచి జరిగి... ప్రతి ఒక్కరు భోగభాగ్యాలతో ఆనందంగా, సంతోషంగా ఉండాలని... నూతన సంవత్సరం అందరికీ శుభవార్తలు, విజయాలను తీసుకురావాలని కోరుతూ...ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## బడుగులకు రాజ్యాధికారం దిశగా బీసీలు అడుగులు

### - పిఎసిఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజు గౌడ్ - ఈనెల 9న మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహా ఆవిష్కణకు ఆహ్వానం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించే దిశగా బీసీలు అడుగులు వేస్తున్నారని బీసీ నాయకుడు, పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులాల్లో సామాజిక చైతన్యం మొదలైందని, రాబోయ్యే రోజుల్లో అట్టడుగు వర్గాలతో కలిసి దేశం అంతటా పాలకులుగా మనల్ని మనమే పరిపాలించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. 175 సంవత్సరాల క్రితమే సమాజంలో అగ్రవర్ణాల అనిచివేతకు గురై సామాజిక వికాసం పొందని కులాల్లో చైతన్య జ్వాలలు రగిలించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాలు, మహిళలు విద్య అభ్యసం చేస్తేనే సామాజిక మార్పు వస్తుందని బలంగా నమ్మిన పూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా చేసి బాలిక విద్యను ప్రొత్సహించి పురుషాధిపత్యాన్ని వ్యతిరేకించిన గొప్ప సామ్యావాది అన్నారు. థామస్ పైన్ అరే ఇంగ్లీష్ కవి రాసిన "రైట్స్ ఆఫ్ మ్యాన్" అనే పుస్తకాని చదివి సామాజిక న్యాయం పట్ల తీవ్రమైన భావాన్ని పెంపొందించుకున్నాడు. అలాగే 1873లో సత్యశోధక్ సమాజ్ స్థాపించి మహిళలు, శూద్రులు, దళితులు వంటి అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాటం చేశాడని తెలిపాడు. పూలే రాసిన "గులాంగిరి" అనే పుస్తకంలో అప్పటి సామాజిక పరిస్థితులను, నిమ్న వర్గాలపై అగ్రవర్ణాల కృత్యాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితానే త్యాగం చేసిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని పండుగలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9న నిర్వహించే విగ్రహా ఆవిష్కరణకు మండలంలలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యతను చాటాలని కోరారు. విగ్రహా ఆవిష్కరణకు అన్ని పార్టీల ప్రముఖులను, ఆయా కుల సంఘాల నాయకులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆయన రాష్ట్ర దళిత సంఘాల నాయకుడు మంగి విజయ్, విగ్రహా ఆవిష్కరణ కమిటి సభ్యులు అంతటి రాజేందర్, సత్యశీల సాగర్, ఇండ్ల శ్రీనివాసులు, ఆల్వాల భగవంత్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ గౌడ్, పృధ్వీరాజు, కిశోర్, ఆఫ్జల్ తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమానికే సింగిల్ విండోలు : చైర్మన్ మాడెమోని నరసింహులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** యన్మన్ గండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,1అక్టోబర్ 2024నుండి28 మార్చ్2025 వరకు జమా ఖర్చులు,సంఘం ద్వారా వ్యాపార నిర్వహణ,వ్యవసాయ రుణాలు,దీర్ఘకాలిక రుణాలు వసూలు చేయుట గురించి. చర్చించి,తీర్మానించి,ఆమోదించుటకై సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ప్రాంగణంలో శనివారం సంఘం చైర్మన్ మాడెమోని నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి పాలకవర్గ డైరెక్టర్లు అన్ని గ్రామాల రైతు సంఘాల నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాజనసభ సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ మాడేమోని నరసింహులు మాట్లాడుతూ రైతులకు మన సొసైటీ ద్వారా ఎరువులు,విత్తనాలు సకాలంలో కొరత లేకుండా సబ్సిడీలో అందరికీ అందించడం జరిగిందని, రుణమాఫీ119మంది రైతులకు రూ. 40,77,415మాఫీ జరిగిందని,ఇంకా రూ. 66,57,012 మాఫీ విడుదల కావలసి ఉన్నదని,ఈ ఆర్థిక సంవత్సరంలో సంఘం ద్వారా రైతులకు రసాయన ఎరువులను విక్రయించడం వల్ల సుమారు రూ. 76,800లాభం వచ్చిందని,సంఘం ద్వారా వరి ధాన్యం 33600 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని,దీనికిగాను రూ. 10,75,200కమిషన్ సంఘంకు రావాల్సి ఉందని, సింగిల్ విండో ద్వారా విద్యరుణాలు కూడా అందిస్తున్నామని,అవసరమైన వాళ్ళు ఉపయోగించుకోవచ్చని, ప్రభుత్వ సహకారంతో పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామని,ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గురుకుంట ప్రతాప్, శశిధర్ రెడ్డి, సిద్ధిరాంరెడ్డి ,శ్రీనివాస్ గౌడ్,నాగ అంజయ్య, బాలమ్మ, కృష్ణయ్య, రాజునాయక్, సీఈవో హన్మంతు, ఆడిటర్ లావణ్య, సంఘం మాజీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ సర్పంచులు రుద్రారం కృష్ణయ్య గౌడ్,పోమాల కృష్ణయ్య,మాజీ డైరెక్టర్ నేతికొప్పుల వెంకటేష్, గండు తిరుపతయ్య,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎం రఘు న్యాయవాది



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఏం. రఘు మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు రోడ్డు రవాణా చట్టాన్ని అనుసరించి ఎడమవైపున నడవాలని అన్నారు. విద్యార్థులకు చైల్డ్ మ్యారేజ్ చట్టాలపై అవగాహన కల్పిస్తూ చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోకుండా ఉన్నత చదువులు చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని మైనర్లకు నడపడానికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని తెలియజేశారు మైనర్లు వాహనాలు నడిపినప్పుడు జరిగిన ప్రమాదంలో ఇతరులు మరణిస్తే యజమానులపై హత్య కేసులు నమోదవుతాయని తెలియజేశారు. అలాగే చిన్న వయసులో ప్రేమ పేరుతో విద్యార్థిలను వేధిస్తే %ూజూూ% చట్టం కింద కేసు నమోదు అవుతాయని దీని ద్వారా చదువుకు దూరమై ఇబ్బందులకు గురవుతారని అలాగే జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి , విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు మరియు కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం, పోక్సో యాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలియజేశారు కార్యక్రమంలో పారా లీగల్ వాలంటర్ రాజేందర్ కుమార్ గారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగస్వామి మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో తెలుగు సంవత్సరాది ఉగాది ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కొత్త మట్టి కుండలో షడ్రుచుల పచ్చడి చేసి వితరణ చేశారు.పాఠశాల కరస్పాండెంట్ సాయిలీల మాట్లాడుతూ పచ్చడిలోని షడ్రుచులు జీవితంలో కష్టసుఖాలు సమానం అనే సందేశం ఇస్తుందని తెలిపారు. విద్యార్థులు , ఉపాధ్యాయులు మన సంస్కృతులు, సంప్రదాయాలను పాటిస్తూ రాబోయే తరానికి తెలియచేయాలని అన్నారు. ప్రిన్సిపాల్ బాలప్ప, అమీనా, హెచ్.నర్సింహా, సురేందర్ గౌడ్,హరీష్, లక్ష్మిప్రియ, ఉమ, లక్ష్మీదేవి ,శ్రావణి, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో



ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సర ఉగాది పండుగ వేడుకలను శనివారం ముందస్తుగా ఘనంగా జరుపుకున్నారు. ఆనంతరం విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత ,పచ్చడి,తెలుగు సంవత్సరం, నెలలు, తిథి, వారం, నక్షత్రాలు, పంచాంగం, సంస్కృతి, సంప్రదాయాల గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించి ఏఐ పైలట్ ప్రాజెక్టు అమలు తీరు, విద్యార్థుల సామర్థ్యాలు, నైపుణ్యాలు వారికి వివరించారు. ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు. శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్,జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ నిజగుణ శివయోగి ,సర్వీస్ పర్సన్స్ సోఫీ,శివమ్మ మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, చాంద్ బీ,సురేఖ, గ్రామస్తులు వాకిటి భీమశంకర్,,అశోక్,రమేష్, నర్సిములు, యంకప్ప, రామప్ప అంజమ్మ, శ్రీదేవి ,నాగమ్మ ,మైనుద్దిన్ నాగప్ప, పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత



పాఠశాలలో శనివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు షడ్రుచులను కలిపి పచ్చడిని తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు నూతన సంవత్సరాది ఆరంభానికి ఉగాది వేడుక పునాది అన్నారు. ఈ ఏడాదికి విశ్వావసు నామ సంవత్సరంగా పిలుస్తామని, తెలుగు సంవత్సరాల్లో ఇది 39వ ఏడాది అని, కలియుగంలో 5,126వ సంవత్సరంగా తెలియజేశారు. సూర్య భగవానుడు ఈ ఏడాదికి అధిపతిగా ఉంటాడన్నారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు కొత్త ఆలోచనలకు నాంది పలికి, చెడును దూరంగా ఉంచుతూ ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, నమ్రత, షమీనా, సౌజన్య, విజయ, అమల, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

**కోస్గి మేజర్ న్యూస్:** ముశ్రీఫాలోని ఎస్సి కాలనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా ఉగాది సంబరాలు నిర్వహించుకున్నారు .ఉగాది పండగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. తీపి, వగరు, పులుపు, చేదు రుచులతో తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుందని ప్రధానోపాధ్యాయులు భానుప్రియ తెలిపారు.అనంతరం విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్



కార్యక్రమంలో అనేక రకాల పిండి వంటలు,స్వీట్స్ తయారు చేసి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య వ్యవహరించారు. పాఠశాల విద్యార్థుల రకరకాల వంటలు చేసుకొని వచ్చి మంచి రుచిని కలిగిన వంటలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు,ప్రత్యేక బహుమతులను విద్యార్థులకు ప్రోత్సాహకంగా అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోత్స్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించుటకు ప్రత్యేక కృషి

## - జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె రవికుమార్ నాయక్



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య ద్వారా అందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ ఆరోగ్య సేవలు నాణ్యంగా ఉంటూ ప్రజలకు మెరుగ్గా అందించాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే రవికుమార్ నాయక్ అన్నారు.బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న గంగారం ఆరోగ్య ఉపకేంద్రంలో శనివారం నాడు జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపుకు ప్రత్యేకంగా వర్చువల్ పరిశీలన జాతీయ అధికారులు నిర్వహించారు.జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం ఢిల్లీ అధికారులు డాక్టర్ సంజయ్ మిశ్రా,డాక్టర్ సుందరం అంతర్జాలాం ద్వారా ప్రత్యేకంగా వర్చువల్ పద్ధతిలో పరిశీలించారు.ఆస్పత్రిలో అందిస్తున్న సేవలు,సిబ్బంది పనితీరు,రోగులకు అందిస్తున్న ఆరోగ్య సేవలు వివరాలు, రోగులకు కల్పిస్తున్న వసతులు, చికిత్సలు, రోగులు పొందుతున్న వైద్య సహాయం,ఆస్పత్రిలో నిర్వహిస్తున్న నివేదికలు తయారు చేస్తున్న పద్ధతి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వర్చువల్ విధానంలో ప్రత్యేకంగా వివరించారు. జిల్లాలో పూర్తిగా వెనుకబడ్డ గ్రామీణ మరియు గిరిజన ప్రాంతంగా గుర్తింపు పొందిన గంగారంలో అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న మరియు మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ బి.తేజస్విని ఇతర ఆరోగ్య సిబ్బంది ప్రత్యేకంగా పరిచయం విధానంలో పాల్గొని వారికి అడిగిన నివేదికలు అందించారు.నాణ్యత ప్రమాణాల పరిశీలన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్వాలిటీ అషూరేన్స్ మేనేజర్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ జాతీయ అధికారులతో సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న, డాక్టర్ తేజస్విని డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్, డాక్టర్ సంతోష్ కుమార్, పర్యవేక్షకులు బాలమని ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి ,నగేష్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు బోజ్జమ్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి, జ్యోతి, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు అంబేద్కర్ కళాభవన్లో పాలమూరు ఉగాది ఉత్సవాలు

## - సుద్దాల హనుమంతు సాంస్కృతిక వేదిక -అధ్యక్షులు బెక్కం జనార్ధన్



**పాలమూరు మేజర్ న్యూస్:** సుద్దాల హనుమంతు సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో సాయంత్రం నాలుగు గంటలనుండి పాలమూరు ఉగాది ఉత్సవాలు జరుపుతున్నామని ఆ సంస్థ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు బెక్కం జనార్ధన్,డాక్టర్ ఏ. మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం సుశ్రుత ప్రజా వైద్యశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.తెలుగు ప్రజలు నూతన ఏడాదిలో అతి ముఖ్యమైన పండుగగా ఉగాది జరుపుకుంటారని తెలిపారు. పాలమూరు జిల్లా కలలకు విభిన్న రంగాల కలలో సంస్కృతికి పుట్టినిల్లు అని, శ్రమ జీవులు, కవులు కళాకారులు మేధావులకు పేరుగాంచింది అన్నారు. శ్రమ చేసే ప్రజలు పాడుకునే పాటలు ఎన్నో ఉన్నాయని, ప్రజాపాటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజా కలలను బ్రతికించాలని ఉద్దేశంతో సుద్దాల హనుమంతు సంస్కృతిక వేదిక పనిచేస్తుందన్నారు. సామాజిక మాధ్యమాలు, పాశ్చాత్య విష సంస్కృతి దాడి వల్ల ప్రజా కలలు అంతరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుల,మత, వర్గ విభేదాలకు తావు లేకుండా కలిసికట్టుగా ఉండే ఆటపాటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని వి నూతనంగా జరుపుకునేందుకు, కళా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ కవులు కళాకారులను సన్మానించనున్నామన్నారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంగీత నాట్య అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్ల కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ హాజరుకానున్నారని తెలిపారు. పట్టణంలోని ప్రజలు, విద్యార్థులు, యువత మేధావులు,డాక్టర్లు న్యాయవాదులు ఉగాది ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సుద్దాల హనుమంతు సాంస్కృతిక వేదిక కార్యదర్శి ఎం కురుమయ్య పాల్గొన్నారు.

# దారి దోపిడీ దొంగల అరెస్టు

## - రూ : 80 వేలు విలువగల మొబైల్ ఫోన్. 15 వేల రూపాయలు నగదు స్వాధీనం - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి క్రైమ్ మెజర్ న్యూస్ :** దారి దోపిడీ దొంగతనాలకు పాల్పడిన దొంగలను గుర్తించి అరెస్టు చేసి నగదు, వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావులగిరిధర్ తెలిపారు. క్రైమ్ నెం.49/2025 309 (4) పి ఎస్ గోపాల్పేట బీ ఎన్ ఎస్ నేరం జరిగిన తేది మరియు సమయం 27.03.2025న 06.00 గంటలకు ఫిర్యదుదారుడి వివరాలు 27.03.2025 తెల్లవారుజామున 03.30 గంటలకు షేక్ హైమద్ బంలేట్ అల్లాబకాష్, వయస్సు: 20 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి కార్ డ్రైవర్, %తీ/శీ% 2వ రైల్వే గేట్, గద్వాల్ పట్టణం మరియు జిల్లా. గద్వాల్ పట్టణనివాసి షేక్ అహ్మద్ %ం/శీ% లేట్ అల్లాబకాష్, వయస్సు: 20 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి కార్ డ్రైవర్ తన మా తమ్ముడు ఇర్ఫాన్ వారి ఇంట్లో నుంచి రూ 80,000 తీసుకుని విజయవాడ వెళ్లి, ఆ డబ్బుతో ఐ ఫోన్ కొనుకున్నాడు. తేది 26.03.2025 నాడు విజయవాడ రైల్వే స్టేషన్ పోలీసులు అతని అన్న అబ్దుల్ కి ఫోన్ చేసి ఇర్ఫాన్ గురించి సమాచారం ఇచ్చారు. అది తెలిసిన అతని అమ్మ మిర్యాలగూడలో ఉంటున్న అతని మామతో ఫోన్ లో మాట్లాడి ఇర్ఫాన్ ని తీసుకరమ్మని చెప్పగా, అతని మామ నవాజ్ విజయవాడ కు వెళ్లి ఇర్ఫాన్ ను తీసుకొని వస్తానని చెప్పగా పిర్యాదిదారుడు షేక్ అహ్మద్ తన స్నేహితుడైన రామాంజనేయులు రామాంజి ని తనకు తోడుగా తీసుకొని ఒక కారు టి ఎస్ 3312395 అద్దెకు తీసుకుని, 26.03.2025 నాడు మిర్యాలగూడకు వెళ్లి ఇర్ఫాన్ ని తన మామ దగ్గర ఉంచి, తిరిగి వస్తూ తన తమ్ముడు కొన్న ఐఫోన్ ను తీసుకొని తిరిగి గద్వాలకు వస్తుండగా, తేది 27-03-2025 రాత తెల్లవారుజామున అందాజా 3:30 గంటలకు గోపాలపేట మండలంలోని బుద్దారం గ్రమందాటినా తరువాత ఎర్రచందనం తోట దగ్గర, దారిలో ముగ్గురు వ్యక్తులు కారు ఆపి కొట్టి ఫిర్యాది వద్ద ఉన్న నగదు రూ :1500/- మరియు టెక్నో స్పార్క్ ఫోన్ తో పాటు, అతని తమ్ముడి దగ్గర నుండి తీసుకొచ్చిన ఐ ఫోన్ ను దోచుకున్నారు. మొత్తం వాటి విలువ సుమారు రూ 7.81.500 అని గోపాలపేట పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయగా, నిందితులు నేరానికి పాల్పడిన తీరు: నిందితుడు బోయ రామాంజనేయులు రామంజి, ఫిర్యాది వెంట మిర్యాలగూడ కు వెళ్లి ఫిర్యాదిదారుడు తన తమ్ముడి దగ్గర నుంచి తీసుకొని వచ్చిన రూ : 50,000 విలువైన ఐ ఫోన్ ను దొంగాలించాలనే ఉద్దేశంతో తనకు వరసకు మామ అగు బుద్దారంగ్రామానికి చెందిన, పొడుగు రాజేష్ కు ఫోన్ చేసి తన పథకం గురించి చెప్పగా అందుకు అతను ఒప్పుకొని, అతని గమానికి చెందిన తన స్నేహితులైన విజయ్ కుమార్ మహమ్మద్ సల్మాన్, అశోక్, లకు చెప్పగా వారు కూడా అందుకు ఒప్పుకొని వారి పథకం ప్రకారం రామంజిఎప్పటికప్పుడు ఎక్కడ వస్తున్నది. రాజేష్ కు ఫోన్ లో చెప్పిగా, రాజేష్ తన స్నేహితులకు చెప్పిరాజేష్ చెప్పిన ప్రకారం ఒక స్కూటి పై ముగ్గురుకలిసి బుద్దారం దాటిన తరువాత రోడ్ పై బిజినేపల్లి వైపు నుంచి రామాంజి మరియు బాధితుడువస్తున్న కారును అడ్డగించి ఫిర్యాది ని కొట్టి అతని వద్ద ఉన్న ఐ ఫోన్ సీల్డ్ బాక్స్ అతని 2టెక్నో స్పార్క్ ఫోన్లను మరియు అతని వద్ద ఉన్న నగదు రూ :1500 దొంగలించుకొని ఫిర్యాదికి అనుమానం రాకుండా ఉండేందుకు రామాంజి యొక్క మొబైల్ ఫోన్ ను కూడా తీసుకొని దొంగలించుకొని వెళ్ళినారు. నిందితుల వివరాలు : ఏ 1 బోయ రామాంజనేయులు తండ్రి కూచినె ర్ల విగ్, కె టి దొడ్డి మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా, %ూ%2 పొడుగు రాజేష్ వయస్సు: 22 సంవత్సరాలు. ఏ 3 యేషమోని విజయ్ కుమార్, వయస్సు: 27 సంవత్సరాలు, ఏ 4 మహమ్మద్ సల్మాన్, ఏ 5 చెన్నూరు అశోక్, అందరి గ్రామం బుద్దారం, గోపాల్ పేట మండలం, వనపర్తి జిల్లా నిందితుల నుండి స్వాధీన పరచుకున్నవి: మూడు మొబైల్ ఫోన్ లు అవి ఐ ఫోన్ సీల్డ్ బాక్స్ టెక్నో స్పార్క్ ఫోన్, సామ్సంగ్ ఏ 14. 15వేల రూపాయలు నేరము చేయడానికి వినియోగించిన నాలుగు (04) మొబైల్ ఫోన్లు, మరియు హీరో కంపెనీ స్కూటీ దాని నెం. టీజి 7జే 4924 లను స్వాధీన పర్చుకోనైనది. ఈ కేసు చేదించిన వనపర్తి సీఐ,యం. కృష్ణయ్య, గోపాలపేట ఎస్సై, నరేష్ కుమార్, సీసీఎస్ ఎస్సై, రామరాజు, హెడ్ కానిస్టేబుళ్లు, శ్రీనివాస్ రెడ్డి, నగేశ్, కానిస్టేబుళ్లు, శ్రీనివాస్, ఆంజనేయులు, అభిషేక్, రాజారామ్, మౌలన, మురళి లు కలసి ఇట్టి కేసును ఛేదించి, అరెస్టు చేసిన అధికారులందరిని వనపర్తి జిల్లా ఎస్పీ గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఇన్చార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వర్ రావు, వనపర్తి సిఐ, కృష్ణ, గోపాల్పేట్ ఎస్సై,నరేష్, సీసీఎస్ ఎస్సై రామరాజు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డెంగ్యూ పాజిటివ్ ఇళ్లను పరిశీలించిన వైద్య అధికారులు





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో డెంగ్యూ వ్యాధి సోకిన ఇళ్లను శనివారం డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డి ఐ డాక్టర్ పరిమళ మండల వైద్యాధికారి కృష్ణకుమారి సందర్శించి వివరాలు సేకరించారు జ్వరంతో బాధపడుతున్న ఇంటింటికి వెళ్లి రక్త నమోనం సేకరించడం జరిగింది అంతేకాక ఆరోగ్య సూచనలు చేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిరు నిలువ ఉండకుండా చూసుకోవాలని ఇంట్లో నీటి కుండలను ఎప్పటికప్పుడు శు భ్రపరుచుకోవాలని సూచించారు గ్రామపంచాయతీ సిబ్బందితో పరిసరాలను శు భ్రం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జి సిద్ధ గౌడ్ హెచ్ ఎస్ నాగమణి హెచ్ ఏ శ్రీనివాస్ ఏఎన్ఎం వెంకటమ్మ ఆశాలు ఉన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు..



**కోస్గి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని శివాజీ చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహాన్ని కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డీకే రాములు,సామల వెంకట్ ప్రసాద్,కుమ్మరి అంజిలయ్య,చాకలి మల్లేష్,అమృత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా పళ్ళ వీధిలో టిడిపి జెండా ఆవిష్కరణ తోపాటు పేదలకు పండ్లు పంపిణి చేశారు.సరాఫ్ బజార్ బాలాజీ మందిర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు ఓం ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడారు. ఈకార్యా క్రమం లో రాష్ట్ర టిడిపి నాయ కులు జహిర్ అహ్మద్ యాబ న్న చౌదరి వద్ది నారాయణ భీమన్న వద్ది నారాయణ పెంటయ్య గోపాల్ యాదవ్ , రాములు పి, రాములు కిష్టప్ప లక్ష్మప్ప సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను శనివారం అడ్డాకుల మండల కేంద్రంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగుర వేశారు. స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి జనార్ధన్ సీనియర్ టీడీపీ నాయకులు గుడిబండ సత్యనారాయణ రెడ్డి, నరేష్,యాదిరెడ్డి, రామ్మూర్తి, నాగరాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ అవీర్భావ దినోత్సవ వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ హడక్ కమిటీ సభ్యులు రాములు యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్ పార్లమెంట్ నియోజకవర్గ హాథక్ కమిటీ మెంబర్, మొగులప్ప, తిమ్మరెడ్డి ,విరన్నగౌడ్ .నందు,వేంకటప్ప,నారాయణ ,రాజు, కన్కప్ప,బుగ్గప్ప ,అంజప్ప, నర్సప్ప, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం అచ్చంపేట పట్టణంలో ఉప్పునుంతల రోడ్డులో గల టిడిపి దిమ్మె వద్ద టిడిపి శ్రేణులు పార్టీ జెండాను ఆవిష్కరించి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు సత్యనారాయణ మాట్లాడుతూ దివంగత నాయకుడు నందమూరి తారామక రామారావు 1982 మార్చి 29న టిడిపిని స్థాపించడం జరిగిందని టిడిపి జెండాపై అన్నదాత రైతన్నలకు గుర్తుగా నాగలి, కార్మిక శక్తికి గుర్తుగా చక్రం పేదలకు ఇల్లు అనే నిదాన నినాదంతో గుడిసే గుర్తులను పార్టీ జెండను ఎజెండాగా చేసుకొని పార్టీని స్థాపించడం జరిగిందని, పార్టీ పెట్టిన తొమ్మిది నెలల లోపే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 294 అసెంబ్లీ సీట్లలో 202 సీట్లను గెలుచుకొని పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిగా అయ్యాడని, అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, పెన్షన్ విధానం, 70 రూపాయలకే చీర దోవతి వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి తెలుగు ప్రజలకు అందించిన ఘనత నందమూరి తారక రామారావు దేనిని ఎంతోమంది యువకులకు రాజకీయ బిక్ష పెట్టి ఉన్నత స్థాయిలో నిలిపిన వ్యక్తి ఎన్టీఆర్ ఏ అని అన్నారు. నాడు కొనసాగుతున్న 45 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి తెచ్చిన ఘనత నందమూరి తారక రామారావు దేనిని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఆరుసార్లు టిడిపి అధికారంలోకి రావడం జరిగిందని, నాలుగుసార్లు అధికారం కోల్పోయి ప్రతిపక్షంలో ఉన్నారని అన్నారు.

## ఘనంగా తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మెయిన్ రోడ్ లో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకోవడం జరిగినది ఈ సందర్భంగా పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పుల రమేష్ మాట్లాడుతూ 1982 వ సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల కర్షకుల కార్మికుల పేద ప్రజల కొరకు తెలుగు ప్రజల కొరకు పార్టీని ఏర్పాటు చేయడం జరిగినది 43 సంవత్సరాలు తెలుగు ప్రజలు గుండెల్లో పెట్టుకున్న పార్టీ తెలుగు వారి ఆత్మ గౌరవం కొరకు పుట్టిన పార్టీ తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన పార్టీ ఆడపడుచుల అండగా నిలిచిన పార్టీ రైతన్నలకు కన్నీరు తుడిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ భావి తరాల భవిష్యత్తుకు అండగా నిలిచిన పార్టీ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందజేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది మహిళలకు సమాన హక్కులతో పాటు ప్రజలలో చైతన్యవంతం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందన్నారు ఎంతోమంది రాజకీయ చైతన్యంతో ప్రజాప్రతినిధులుగా ఎమ్మెల్యే ఎంపీలుగా కలిసి పని చేసే అవకాశం తెలుగుదేశం ద్వారా లభించింది అన్నారు ప్రజలు తెలుగుదేశం పార్టీని తెలంగాణలో ఆదరిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాము పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరామ్ నాగర్ కర్నూల్ జిల్లా నందమూరి బాలకృష్ణ అధ్యక్షులు యాదగిరి సుబ్బారెడ్డి ఎండి సుల్తాన్ తీగల శ్రీకాంత్ దివాకర్ విష్ణు ఖాజా వాసు తదితరులు పాల్గొన్నారు

## గుమ్మడి నరసయ్యకు చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫల్య పురస్కారం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆదివాసి హక్కుల పోరాట యోధుడు ఇల్లెందు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యకు చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫల్య పురస్కారం 2025 ఇస్తున్నట్లు సి భాస్కరరావు తెలిపారు శనివారం ఉదయం సి.ఎన్ .ఆర్.హైస్కూల్ లో పురస్కారం సభ కరపత్రం ఆవిష్కరించారు.ఏప్రిల్ 5 శనివారం ఉదయం 10గంటలకు తిరుమల పంక్షన్ హాల్ లో జరిగే ఈ సభకు ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు. ప్రతి ఏటా ఈ పురస్కారం ఏప్రిల్ నెలలో ఇస్తున్నామని గతంలో దుశర్ల సత్యనారాయణ, నాళేశ్వరం శంకరం, కమ్యూనిస్టు రంగమ్మ నాగవరం బాల్ రాంకు అందజేశామని, ఆదివాసీల హక్కుల కోసం పంటల గిట్టుబాటు ధరలు కూలీ రేట్లు,నిరంతరం రైతు సమస్యలపై నిరంతరం పోరాడిన ఉద్యమ నాయకుడు ఐదుసార్లు ఖమ్మం జిల్లా ఇల్లెందు శాసనసభ్యునిగా ఎన్నికై నేటికీ సాధారణ జీవితం గడుపుతున్న మన కాలపు యోధుడు ప్రజా నాయకుడు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యకు చింతలలపల్లి నిర్మలాదేవి నారాయణ రావు జీవన సాఫల్య పురస్కారం కింద 20000 నగదుతో పాటు శాలువా మెమొంటోతో సత్కరిస్తామని తెలిపారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్,ఎదిరెపల్లి కాశన్న,ముచ్చర్ల దినకర్ కల్వకోలు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. కవులు కళాకారులు బంధుమిత్రులు తప్పక హాజరై సభను జయప్రదం చేయలని కోరారు

# ప్రభుత్వ ఉద్యోగం ద్వారా ప్రజాసేవకు అంకితం అవ్వాలి

### - డిప్యూటీ తాసిల్దార్ బక్షి శ్రీకాంత్ రావు పదవి విరమణ సన్మాన సభలో కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికీ దక్కదని, అలాంటి అవకాశాన్ని పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా రెవెన్యూ విభాగంలో ప్రస్తుతం ఐ సెక్షన్ సూపరిండెంట్గా విధులు నిర్వహిస్తున్న నాయబ్ తహసిల్దార్ బక్షి శ్రీకాంత రావు ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులకి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సహా శ్రీకాంతరావు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సహోద్యోగులు హాజరయ్యారు. ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీకాంత్ రావుని కలెక్టర్, అదనపు కలెక్టర్ల తోపాటు, సన్నిహితులు, సహోద్యోగులు శాలువాలతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, ఆ అవకాశం దక్కిన వారు దాన్ని సద్వినియోగం చేసుకొని సేవ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీకాంత రావు తన ఉద్యోగాన్ని క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించారన్నారు శ్రీకాంత రావు నుండి వచ్చే ఫైల్ ఏదైనా తెలుగు భాషలో చాలా స్పష్టంగా ఉంటుందని, చాలా మంచి నైపుణ్యత, అనుభవం కలిగిన ఉద్యోగి అని కొనియాడారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇవ్వడానికి వచ్చే బాధితులతోనూ ఆయన ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. పెండింగ్ ఫిర్యాదుల స్టేటస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉంటారని చెప్పారు. ఇప్పుడు ఆయన ఉద్యోగ విరమణ పొందుతున్నారని చెప్పడం బాధగానే ఉందని అన్నారు. శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ తర్వాత తన తదుపరి జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ శ్రీకాంత రావు చాలా మృదుస్వభావి అని, పనిని ఎంతో పద్ధతిగా చేస్తారని చెప్పారు. ఆయనకు అన్ని విషయాల పైన అవగాహన ఉందని అన్నారు. ప్రజావాణి అర్జీలను పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య మాట్లాడుతూ శ్రీకాంత రావు సమయపాలన కలిగిన వ్యక్తి అని, ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. వీరితోపాటు కార్యక్రమానికి విచ్చేసిన వారంతా శ్రీకాంత్ రావు విధుల్లో భాగంగా చేసిన ప్రజాసేవ గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రావు సన్నిహితులు, పాత్రికేయులు, సహోద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాంతారావు ను సన్మానించిన మాజీ కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్...



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి కలెక్టరేట్ లో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న బక్షి శ్రీకాంత్ రావు పదవి విరమణ కార్యక్రమం శనివారం వనపర్తి ఐ డి ఓ సి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 32 వ వార్డు మాజీ కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ శ్రీకాంత్ రావు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసశారు. అనంతరం కలెక్టర్ తో కలిసి శ్రీకాంత్ రావు ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగంతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిష్టాత్తులు అని కొనియాడారు డిప్యూటీ తల్సిల్దార్ వివిధ హెూదాల్లో పనిచేసి ప్రజలకు చేరువై నారని అన్నారు వారి శేష జీవితం మంచిగా సాగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని నాగన్న యాదవ్ కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన సేవకుల మధు అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుడి కుటుంబాన్ని పరమార్శించి, మృతుడి తల్లి అలివేలుకు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమల్ల శ్రీశైలం, డొక్క జంగయ్య, మొక్తాల బాల్, జంగయ్య, చిక్కొండ శ్రీశైలం, ఎముక మహేష్, ఎముక శ్రీహరి, శివ సాయి, గోపాల్, పరమేష్, కట్ట రమేష్, జంగయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, పర్వతాలు, తదితరులు ఉన్నారు.

## అచ్చంపేట ఎమ్మెల్యేను పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అచ్చంపేట ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు ఇటీవల గుండె ఆపరేషన్ జరిగి హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ లో విశ్రాంతి తీసుకుంటునారు. శనివారం హైదరాబాద్ లోని వారి నివాసనికి వెళ్లి ఎమ్మెల్యే వంశీకృష్ణ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకొని మనోధైర్యానిచారు.. వంశీకృష్ణ పరామర్శించిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి. దంపతులు డాక్టర్ రాజా బన్సీ దేవి మల్లు. టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు.డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన ఏషామోని ఆంజనేయులు మృతి చెందడంతో ఆ కుటుంబానికి బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం కింద రెండు వేలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎండి గౌస్ ఏశమోనిశేఖర్ తోళ్ల రవి పానుగంటి ఓంకార్ తోళ్ల మద్దిలేటి ఏషామోని శ్రీను నందిమల్ల యాదయ్య మాసయ్య తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో వడ్డె చిన్న బాలయ్య మరణించడంతో శనివారం బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి రూ. స్థానిక నాయకుల ద్వారా 5000 ఆర్థిక సాయం పంపించారు. పరామర్శించిన వారిలో వడ్డే సాయి, తిరుపతయ్య, కృష్ణయ్య, రఘురాములు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పట్ల హర్షం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల నుండి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మండల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విశ్వా వాసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్. ఈ ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ తెలిపారు. ప్రజలంతా సంతోషంగా తమ పండుగలను జరుపుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## అమావాస్య పూజలు...అన్నదానాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం అమావాస్యను పురస్కరించుకుని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.పట్టణంలోని మడి ఈశ్వర్ మందిరంలో ఎస్ ఎస్ కే.సమాజ్ ఆధ్వర్యంలో అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.తగడ్గర్ పుండప్ప కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.అలాగే అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు.అమావాస్య సందర్భంగా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

## యువ వికాస్ పథకం దరఖాస్తు గడువును పొడిగించాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** యువ వికాస్ పథకం దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించాలని మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో కోరారు తాసిల్దార్ కార్యాలయం లో ఆదాయం కుల ధ్రువపత్రం జారీలో జాప్యం పండుగ సెలవుల కారణంగా దరఖాస్తు చేసుకోవడానికి యువతకు అడ్డంకిగా ఉన్నందున ప్రభుత్వం స్పందించి వెంటనే గడువు పెంచాలని 5వ తేదీ కాకుండా పెంచాలని కోరారు తాసిల్దార్ కార్యాలయం లో సైట్ సాంకేతిక కారణాల వల్ల సరైన సమయం కు సర్టిఫికెట్లు పొందలేకపోయినట్లు తెలిపారు ప్రభుత్వం వెంటనే గడువును పెంచాలని ఆయన కోరారు.

### కుల వివక్షను నిర్మూలించాలి : ఏఎస్ఐ జనార్ధన్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో శనివారం అంటరానితనం నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఏఎస్ఐ జనార్ధన్ మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,అన్ని కులాలు,అన్ని వర్గాల వారు సోదరభావంతో మెలగాలని,ఎస్సీ,ఎస్టీలను వివక్షతో,అగౌరవంతో,పౌర హక్కులకు,వ్యక్తుల మనోభావాలకు భంగం కలిగేలా మాట్లాడిన,ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు,ఈ కార్యక్రమంలో ఆర్ఐ గాయత్రి,కారుకొండ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎంఎల్ఏ డా. చిట్టెం పర్ణిక రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలో లక్కీ ఇంటర్నెట్ సెంటర్ ను స్థానిక నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. అనంతరం అవుసులోని పల్లి లోని అచ్చమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ అందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప,మండల అధ్యక్షుడు కె బాల్ రెడ్డి,యువ నాయకులు సాయికిరణ్,జోగి రాజు ,వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలి : డిఎస్పీ లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. విశ్వ వసునామ సంవత్సరం ఉగాది అమావాస్యను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని 9 వ వార్డు కర్రెమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహ కులు తీర్థ ప్రసాద వితరణ అందజేశారు. యువకులు పెద్ద ఎత్తున చేరుకొని అమ్మ వారికి పుష్పాభిషేకం, పంచామృత అభిషేకం, కుంకుమా ర్చన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేప ట్టారు. అనంతరం ఆలయ నిర్వాహకులు డిఎస్పిని శాలువాతో ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో వార్డు యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు - మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలకు, జిల్లా ప్రజలకు శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాది పర్వదిన ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టి జిల్లా అద్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి. ఈ సంద్భంగా వారు మట్లాడుతూ లేత మామిడి ఆకుల తోరణాలు శ్రావ్యమైన కోయిల రాగాలు అందమైన ముగ్గులు కొత్త వస్త్రాలతో కళకళలాడిపోతున్న పిల్లలు ఉగాది పండుగ సంబరాలు కష్టాలెన్నైయినా రానీయండి సవాళ్లెన్నైనా ఎదురవనీయండి కలిసి నిలుద్దాం, గెలుద్దాం అన్నారు ఈ నూతన తెలుగు సంవత్సరం మీకు అన్నింట్లో గెలుపునందించే సంవత్సరం కావాలని తెలుగు నూతన సంవత్సరం శ్రీ విశ్వవాసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేట మహిళలకు పురస్కారం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ సంకల్ప ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం జేయన్ టి యూ కళాశాలలో జిల్లా కేంద్రానికి చెందిన రోహిణి లాహెూటి, మెకానిజంలో బి పద్మ సమాజిక సేవలో బాలమణి చేనేత రంగంలో వీరు అందించిన సేవలకు శాలువ పుష్పగుచ్చం జ్ఞాపిక సత్కరించి ప్రసంశ పత్రం అందించారు ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జ్ ఇందుమతి ప్రొఫెసర్ సురేఖ మాట్లాడుతు మహిళలు సమాజ సేవాతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని శ్వశక్తి తో స్వయం ఉపాధితో ఎదిగలని సమాజ సేవకు ఆదర్శంకావాలని అభినందించారు.

# నిరుపయోగంగా నీటి తొట్లు

## - నిర్వహణ పట్టించుకుని అధికారులు

## - దప్పికతో అల్లాడుతున్న మూగ జీవాలు



**లింగాల, మేజర్ న్యూస్:** పంచాయతీ అధికారుల నిర్లక్షం, అలసత్వంతో పశువులు, మేకల,గొర్ల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన నీటితొట్లు మూలనపడ్డాయి. వాటిల్లో నీరు నింపడం లేదు. కొన్ని తొట్లు కూలిపోయాయి. ఎండల్లో పశువుల కోసం నీటితొట్లు కట్టారు. వాటి నిర్వహణపై అధికారులు, పంచాయతీ పాలకవర్గాలు పట్టించుకోవడం లేదు. చెరువుల్లో నీరెండి, తొట్లలో నీరు లభించక మూగ జీవాలు దప్పికతో అలమటిస్తున్నాయి. చెన్నంపల్లి, సురపూర్, శ్రీరంగాపూర్, జీలుగుపల్లి, జీలుగు పల్లి తండా తదితర గ్రామాల్లోని నీటితొట్లలో చుక్కనీరు లేదు.ఎవరూ నింపే ప్రయత్నాలు చేయడం లేదు. కొన్ని నీటితొట్ల గోడలు కూలాయి. ఒక్కో తొట్టికి రూ.19,958 ఉపాధి హామీ నిధులు వెచ్చించి నిర్మించారు. నీటితొట్లలో పంచాయతీ అధికారులు నీరు నింపాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. దీంతో రైతులు, పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీలుగుపల్లి తండా గ్రామంలో నీటి తొట్టి పూర్తిగా ధ్వంసం అయింది. చెన్నంపల్లి గ్రామంలో నీటి తొట్టి కంప చెట్లతో నిండి వృధాగా మారింది. ఎండ కాలంలో నీటికి పశువులు అల్లాడుతున్నాయని, అధికారులు వెంటనే చర్యలు తీసుకొని నీటి తొట్లకు మరమ్మతులు చేయించి నీరు నింపేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** అసెంబ్లీలో జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాల కేటాయింపును లేవనెత్తినందుకు, టీయూడబ్ల్యూజే ఐజేయు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కమిటీ మరియు నాగర్‌కర్నూల్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులు పుష్పగుచ్ఛం అందించి, మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో మాత్రమే కాకుండా, సంబంధిత శాఖ మంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించనున్నట్లు కూడా మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పలుస విజయ్ గౌడ్, పుట్టపాగ వెంకట స్వామి, కందికొండ మోహన్, కొండకింద మాధవరెడ్డి, సందు యాదగిరి, ధర్వేష్, జంగిటి రాంప్రకాష్ పాల్గొన్నారు.

## మోధి పూర్ అంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న మోదీ పూర్ గ్రామపంచాయతీలోని వెలిసిన స్వయంభు ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు సమీపంలో ఉన్న చెరువు లో ప్రత్యేక పూజలు నిర్వహించి జల్ది బిందె ఉత్సవాన్ని స్వామివారి సన్నిధికి తీసుకు రావడం జరిగింది. అంజనేయ నమస్కరంతో దేవాలయం మొత్తం మారు మోగింది. అంతకుముందు ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్ తో పాటు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి ఎమ్మెల్యే కు సన్మానం చేశారు. అదేవిధంగా స్వామివారిని దర్శించుకుని గ్రామస్తులు ,మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, రాము నాయక్, పి. శేఖర్ రామస్వామి, శేఖర్ గౌడ్ ,బాలరాజ్ గౌడ్ , అనంతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నియోజకవర్గ గ్రామీణ రహదారులకు మహర్దశ

## - హెచ్ ఎం ఎం పథకం ద్వారా అత్యవసర నిర్వహణ నిధులు రూ.11.44 కోట్లు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం లోని గ్రామీణ రోడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 11. 44 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి పేర్కొన్నారు నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దామోదర రాజనర్సింహ కి, రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, పంచాయతీరాజ్ శాఖ.మంత్రి సీతక్కకి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రోడ్ల అత్యవసర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం హెచ్ ఏ ఎం పథకం నుంచి రోడ్లు మరియు భవనాలు. పంచాయతీరాజ్ శాఖల ద్వారా రూ. 11.44 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఖిల్లా ఘణపురం నుంచి మహ్మద్హుస్సేన్ పల్లి గ్రామానికి రహదారి నిర్వహణ నిమిత్తం రూ 1కోటి మంజూరు పెద్దమందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారి నుంచి వయా గట్లఖానాపురం సోళీపురం వరకు రూ. 2.51 కోట్లు గోపాల్పేట మండలం పి డబ్ల్యూ డి రోడ్డు నుంచి, జిల్లా పరిషత్ రోడ్డు వరకు వయా పొలికెపహాడ్ రూ.1.51 కోట్లు చిట్యాల గ్రామం నుంచి చిట్యాల తండా వరకు 92 లక్షలు రేవల్లి మండలం నాగపూర్ లూప్ రోడ్ నుంచి నాగపూర్ వరకు రూ 1.50 కోట్లు ఖిల్లా గణపురం రోడ్లు మరియు భవనాలు శాఖ రోడ్డు నుంచి వయా సోళీపూర్,ఉప్పరపల్లి, సురాయపల్లి, జగ్గయ్యపల్లి, సుంకరయ్య పల్లి, కందూరు వరకు రూ 1.50 కోట్లు ఖిల్లా ఘనపురం మండలం సూరాయపల్లి బ్రాంచ్ రోడ్ నుంచి సూరాయపల్లి గ్రామం వరకు రూ. 80 లక్షలు వనపర్తి నుంచి పెబ్బేరు రోడ్డుకు రూ. 70 లక్షలు వనపర్తి నుంచి వయా చిట్యాల బుద్ధారం రోడ్డు వరకు రూ. 30 లక్షలు గోపాల్పేట నాగర్కర్నూల్ వయా పోలికేపహాడ్ రోడ్డుకు రూ. 70 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇందుకు సంబంధించి వెంటనే పనులు ప్రారంభమవుతాయని ఆయా గ్రామాల మధ్యన ఈ రహదారుల మరమత్తుతో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే వివరించారు.

# శ్రీశైలం వెళుతుండగా రోడ్డు ప్రమాదం

## - ఇన్నోవా కార్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు - పలువురికి గాయాలు







**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట నియోజకవర్గం మండలం నల్లమల అడవి ప్రాంతం దోమల పెంట గ్రామానికి సమీపంలో శనివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనపై ఈగలపెంట ఎస్సై వీరమల్లు హైదరాబాద్ నుంచి కొందరు శ్రీశైలం మండలాల దర్శనానికి ఇన్నోవా కార్లో వెళ్తుండగా దోమల పేట గ్రామ సమీపంలోకి రాగానే శ్రీశైలం నుండి హైదరాబాద్ వెళుతున్న పీకేటీ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఇన్నోవా కారును ఢీకొనడంతో ఇన్నోవా కార్ లో ఉన్న ఇద్దరికీ బలమైన గాయాలు అయ్యాయని క్షతగాత్రుల్లో ఒకరు డాక్టర్ సుధాకర్ పటేల్ ఐపీఎస్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా, మరొక రాజేంద్రనగర్ పోలీస్ అకాడమీ లో విధులు నిర్వహిస్తున్నారని, ఈయన తల పై బలమైన గాయాలు కావడం, మరొక వ్యక్తి భగవత్ కృష్ణారావుకు రెండు కాళ్లకు బలమైన గాయాలు అయ్యాయని వారిని వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ఏన్నం ప్రవేట్ ఆసుపత్రికి తరలించి తరలించాలని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పాలిటెక్నిక్ టీఎస్ఆర్‌జేసికి ఉచిత శిక్షణ



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు పాలిటెక్నిక్ మరియు టి ఎస్ ఆర్ జె సి ఎస్ సి ఎస్ టి బి సి మైనార్టీ మరియు ఓసీలకు ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు బిసి మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రభాకర్ మాట్లాడుతూ ,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 14 సంవత్సరాల నుంచి ఎన్నో ర్యాంకులను ఈ కోచింగ్ ద్వారా ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉచిత కోచింగ్ వల్ల చాలామంది రాష్ట్ర ర్యాంకులు సాధించి జిల్లాలోని మంచి పేరు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా పాలిటెక్నిక్ మరియు టీఎస్ ఆర్ జె సి కోచింగ్ ఏప్రిల్ నాలుగో తారీఖు నుండి ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. ఆసక్తి గలవారు 915 44 4 6 3 9 3 నెంబర్ కు సంప్రదించాలని హరికృష్ణ బీసీ మేధావుల సంఘం సభ్యులు తెలియజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలో లోకుర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులందరకీ అభినందనలు,మరియు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమని యువకులంతా ఏదో ఒక క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, మండల అధ్యక్షుడు కె బాల్ రెడ్డి,యువ నాయకులు సాయికిరణ్, జోగి రాజు, నారాయణరెడ్డి, రాచప్ప, సుదర్శన్, కాజిబా తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757